భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

29, సెప్టెంబర్ 2026, మంగళవారం భారత్ సమాచార్

రెండు రోజులు మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేత



భారత్ సమాచార్, మహబూబాబాద్ జిల్లా: ఇనుగుర్తి మండలంలో అక్టోబర్ 1, 2 తేదీల్లో రెండు రోజుల పాటు మిషన్ భగీరథ తాగునీటి సరఫరా నిలిపివేయనున్నట్లు మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ మాణిక్యరావు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

గ్రీన్‌ఫీల్డ్ హైవే పనుల కారణంగా..

గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణ పనుల కారణంగా ఇనుగుర్తి మండలంలో మిషన్ భగీరథ ద్వారా సరఫరా అయ్యే తాగునీటిని తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు ఈఈ మాణిక్యరావు వెల్లడించారు. అక్టోబర్ 1, 2 తేదీల్లో నీటి సరఫరా అందుబాటులో ఉండదని తెలిపారు.

ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వాలి

రెండు రోజుల పాటు నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. గ్రామాల్లో టామ్‌టామ్ (దండోరా) ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించి, నీటి సరఫరా నిలిచిపోతున్న విషయాన్ని ప్రజలకు ముందస్తుగా తెలియజేయాలని కోరారు.

ప్రత్యామ్నాయ వనరులు వినియోగించుకోవాలి

రెండు రోజుల పాటు ప్రజలు ప్రత్యామ్నాయ స్థానిక నీటి వనరులు, అందుబాటులో ఉన్న ఇతర నీటి సరఫరా మార్గాలను వినియోగించుకోవాలని సంబంధిత శాఖ అధికారులు సూచించారు. నీటి సరఫరా పునరుద్ధరణ వరకు ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు.

© 2026 Bharath Samachar